# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి

## దమ్మున్న, దక్షత కలిగిన నాయకుడు సీఎం కేసీఆర్

- న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం
- తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు
- పదేండ్ల అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేయాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్
- న్యాయవాదులందరూ బీఆర్ఎస్ గెలుపులో కీలకం : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్




న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

సిటీబ్యూరో, నవంబర్ 4(నమస్తే తెలంగాణ): దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, ఇందుకు ఉదాహరణ హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధేనని అన్నారు. జలవిహార్‌లో శనివారం నిర్వహించిన '10 వసంతాల తెలంగాణలో–న్యాయ వ్యవస్థ ప్రగతి పథం' తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటు అనంతరం న్యాయవాదులకు అనేక సౌకర్యాలు కల్పించామని, దీంతో పాటు ఇంకా కొన్ని న్యాయవాదుల డిమాండ్లను పరిష్కరించాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమగ్ర, సమ్మిళిత, సమతుల్యమైన విధానంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్దేశంలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది తెలంగాణ నినాదమని, ఆ విధానంలో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నదన్నారు. నగరాభివృద్ధిని చూసి సన్నీ డియోల్ ఇక్కడే ఉండిపోవాలని ఉందని ఇటీవలే చెప్పాడని, ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ వచ్చి నగరాభివృద్ధిని చూసిన అనంతరం హైదరాబాదా? ఇది న్యూయార్కా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశాడని గుర్తు చేశారు.

### సంక్షేమ పథకాల రూపకర్త కేసీఆర్..

రైతుబంధు, రైతు బీమా, దళితబంధు లాంటి పథకాలు పెట్టాలంటే నాయకునికి దమ్ము, ధైర్యం కావాలని, సీఎం కేసీఆర్ దమ్మున్న దక్షత కలిగిన నాయకుడు కాబట్టి ఇలాంటి అద్భుతమైన పథకాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. 24 గంటల ఉచిత కరెంట్‌తోపాటు, రైతు బంధు, రైతు బీమా, రైతు వేదికలు కట్టామని.. ఇవన్నీ కేసీఆర్ తోనే సాధ్యమయ్యాయని చెప్పారు. మూడోసారి ముచ్చటగా తామే అధికారంలోకి వస్తామని, మా సీఎం అభ్యర్థి కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో సీఎం ఎవరు కావాలో తెలంగాణ ప్రజలే నిర్ణయిస్తారని, కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రిని ఢిల్లీలో నిర్ణయిస్తారని ఎద్దేవా చేశారు.

### ఢిల్లీ చేతిలో జుట్టుపెట్టి మోసపోవద్దు..

మనం ఓట్లు ఎవరికో వేసి ఆగం కావద్దని, మన ఓట్లు మనమే వేసుకొని, మనమే మూడో సారి అధికారంలోకి రావాలని కేటీఆర్ కోరారు. ఢిల్లీ చేతిలో జుట్టుపెట్టి మోసపోవద్దని బీజేపీ పార్టీని ఉద్దేశించి న్యాయవాదులకు సూచించారు. ఒక్క పలుచని కేసీఆర్‌ను కొట్టడానికి తెలంగాణ ద్రోహులంతా ఒక్కటవుతున్నారని, సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తదన్నారు.

### కొత్త జిల్లాల్లో కోర్టులు ఏర్పాటు చేసుకున్నాం : వినోద్ కుమార్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం జరిగినప్పుడు న్యాయవాదులు తమ వంతు పాత్ర పోషించారని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉంటేనే మన అభివృద్ధి కొనసాగుతుందని గుర్తు చేశారు. ఈ పదేండ్లు జరిగిన అభివృద్ధి ఇలాగే కొనసాగాలని పేర్కొన్నారు. ఇంకో 5 ఏండ్లలో మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజన చేసినప్పుడు జ్యుడీషియల్ వ్యవస్థను అలాగే ఉంచారని, ఉమ్మడి హైకోర్టు ఎన్నిరోజులు ఉండాలని విభజన సమయంలో చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ ఎంపీలు అందరం కలిసి పార్లమెంట్‌లో హైకోర్టు విభజన కోసం చేసిన పోరాటం ఫలితంగా 2018, 31 డిసెంబర్‌లో హైకోర్టు విభజన జరిగిందని వివరించారు.

### బీఆర్ఎస్ గెలుపులో న్యాయవాదులు కీలకం : అంబర్‌పేట్ ఎమ్మెల్యే

2018లో తన గెలుపునకు న్యాయవాదులు కీలకంగా పనిచేశారని, ఈసారి కూడా అలాగే తనకు సహకరించడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు బీఆర్ఎస్ గెలుపులో కీలకంగా పనిచేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నన్ను గెలిపించి సీఎం కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని అడ్వకేట్ మిత్రులను కోరారు. రెండు సార్లు తనకు టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన తెలంగాణ న్యాయవాదులు

### అడ్వకేట్ ట్రస్ట్ నిధికి 500 కోట్లు : కేటీఆర్

అడ్వకేట్ ట్రస్ట్ నిధికి 500 కోట్లతో పాటు ఆరోగ్య బీమాను పెంచనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. దీంతో పాటు జూనియర్ అడ్వకేట్లకు స్టైఫండ్ పెంచనున్నట్లు తెలిపారు. పీపీలకు , ఏజీపీలకు సైతం శాలరీలను పెంచుతామన్నారు. తెలంగాణ వచ్చాకే న్యాయవాదుల జీతాలు పెరిగాయని బార్ కౌన్సిల్ మెంబర్ మోహన్‌రావు అన్నారు. జిల్లా కోర్టులకు 5 నుంచి 20 ఎకరాలు భూ కేటాయింపు జరిగిందని, సొంత భవనాలకు రూ.342 కోట్లు కేటాయించారని చెప్పారు. అడ్వకేట్ల వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయించడంతోపాటు న్యాయవాదుల కుటుంబాలకు 2 లక్షల ఆరోగ్య బీమా, ప్రమాద బీమా కల్పించారని గుర్తు చేశారు. ఇన్ని చేసిన బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రావు, బీసీ కమిషన్ సభ్యుడు ఉపేంద్ర, ఫుడ్ కమిషన్ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, లీగల్ సెల్ నాయకులు రవికుమార్, కళ్యాణ్‌రావు, గోవర్ధన్ రెడ్డి, లలితారెడ్డి, న్యాయవాదులు ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

**మంత్రి చామకూర మల్లారెడ్డి**

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 4 : తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కుందన్‌పల్లి, ప్రజాసాయి గార్డెన్, రామలింగేశ్వర నగర్ కాలనీలో శనివారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారని, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందన్నారు. అంతకు ముందు దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌తో పాటు ప్రగతి నగర్, రామలింగేశ్వర నగర్, ప్రజాయిసాయి గార్డెన్ తదితరు కాలనీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, కౌన్సిలర్లు సురేఖ భాస్కర్ గౌడ్, వెంకటేశ్,నాను నాయక్, శ్రీహరిగౌడ్,సుజాత, కో–ఆప్షన్ సభ్యులు రజిని,నాయకులు శ్రీనివాస్ గౌడ్,రాజు ముదిరాజ్, కిరణ్‌గుప్తా, అనిల్, వెంకటేశ్, మధుగౌడ్ పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

# మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

దుండిగల్, నవంబర్ 4 : మహిళల అభ్యున్నతి,అభివృద్ధిని కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్(డివిజన్) పరిధిలోని ఇందిరానగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, సీనియర్ నాయకుడు రషీద్‌బేగ్, సుజాత ఆధ్వర్యంలో గోల్డెన్ సమాఖ్యకు చెందిన సుమారు 500మంది మహిళలు ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ... మహిళలు స్వయం సమృద్ధిని సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించిన సీఎం కేసీఆర్ వారి సంక్షేమానికి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. పార్టీలో చేరిన మహిళలతో పాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షబానా బేగం, లక్ష్మి, ఆసీయాబేగం, కళ, నఫీజ్‌బేగం, రహెదాబేగం, షబానాబేగం, భానుబేగం, నజీయాబేగంతో పాటు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, సీనియర్ నాయకులు బాల్‌రాజు, కమలాకర్, శ్రీనివాస్, నవాబ్, సింగారం మల్లేశ్, మణి, మంజుల, దుర్గ ,ఊర్మిల, ఫైజానాబేగం, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన మహిళలకు బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్